అర్వపల్లి : తిమ్మాపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారి శ్రీధర్‌రెడ్డి

ధాన్యం కాంటాలు త్వరగా చేపట్టాలి

● వ్యవసాయ అధికారి శ్రీధర్‌రెడ్డి

అర్వపల్లి, ఏప్రిల్ 11 : మండల పరిధిలోని తిమ్మాపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా వ్యవసాయ అధికారి, మండల ప్రత్యేక అధికారి జి.శ్రీధర్‌రెడ్డి గురువారం పరిశీలించారు. కేంద్ర నిర్వాహకులకు సూచనలు, సలహాలు చేశారు. తేమ శాతం వచ్చిన ధాన్య రాశులు అధికంగా ఉండడంతో కాంటాలు త్వరగా చేపట్టాలన్నారు. రైతులు పొలాల వద్దనే ధాన్యాన్ని ఎండ బెట్టుకొని నాణ్యత ప్రమాణాలు వచ్చేలా ధాన్యాన్ని శుభ్రపర్చుకుని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలన్నారు. అలాగే తిమ్మాపురం ఎక్స్‌రోడ్‌లో తాగునీటి ఎద్దడి ఆవాస ప్రాంతాన్ని పరిశీలించి నివారణకు చేపడుతున్న పైప్‌లైన్ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఏఓ, గ్రామ ప్రత్యేక అధికారి ఆర్.శశిధర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నవీన్‌రెడ్డి, ఏఈఓ సత్యం పాల్గొన్నారు.

మద్దతు ధర పొందాలి

నాగారం : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించి మద్దతు ధర పొందాలని జిల్లా విద్యాశాఖ అధికారి, మండల ప్రత్యేక అధికారి అశోక్ తెలిపారు. మండల పరిధిలోని వర్ధమానుకోటలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి మాట్లాడారు. తేమ శాతాన్ని పరిశీలించి త్వరగా కాంటాలు అయ్యేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం మండల పరిధిలోని డి.కొత్తపల్లి పాఠశాలను సందర్శించి పాఠశాల వసతులను గురించి అడిగి తెలుసుకున్నారు.

రామాపురంలో కాలిన మామిడి చెట్లను పరిశీలిస్తున్న రైతు సంఘం నాయకులు

నష్టపోయిన రైతులకు పంటల బీమా ఇవ్వాలి

నడిగూడెం, ఏప్రిల్ 11 : ప్రకతి వైపరీత్యాలతో పంట నష్టపోయిన రైతులకు పంటల బీమా వర్తింపజేసి పరిహారం అందించాలని పండ్ల తోటల రైతు సంఘం రాష్ట్ర నాయకుడు ఏనుగుల వీరాంజనేయులు అన్నారు. గురువారం మండల పరిధిలోని రామాపురంలో ప్రమాదవశాత్తు దగ్ధమైన కుక్కడపు వెంకటేశ్వరరావుకు చెందిన మామిడి తోటను ఆయన పరిశీలించి మాట్లాడారు. మామిడి చెట్లు కాలిపోవడం వల్ల సుమారుగా రూ.50 వేల వరకు నష్టం వాటిల్లిందని తెలిపారు. ప్రభుత్వం బాధిత రైతును ఆదుకోవాలని కోరారు. నాగిరెడ్డి, కోటిరెడ్డి, రామారావు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు సూచనలిస్తున్న ఎంపీడీఓ జానకిరాములు

ఉపాధి కూలీలు జాగ్రత్తలు పాటించాలి

● ఎంపీడీఓ జానకిరాములు

మఠంపల్లి, ఏప్రిల్ 11 : ఉపాధి హామీ కూలీలు వడదెబ్బ భారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని ఎంపీడీఓ జానకిరాములు అన్నారు. మండలంలోని యాతవాకిళ్ల గ్రామంలో ఉపాధి హామీ పనులను పరిశీలించి ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఉదయం 6 నుంచి 8 గంటల వరకు పని ముగించుకోవాలని కూలీలకు సూచించారు. ఎండ వేడిమికి రక్షణగా తలకు పాగా కానీ, కండువా కానీ కప్పుకోవాలన్నారు. వడదెబ్బ సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోలాహలం లక్ష్మీనరసింహరాజు, కార్యదర్శి నగేశ్, ఫీల్డ్ అసిస్టెంట్ భిక్షం, మండల అధికారులు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ చేస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

సుమన్ యువసేన ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

బొడ్రాయిబజార్, ఏప్రిల్ 11 : వేసవిలో బాటసారుల దాహార్తిని తీర్చేందుకు సుమన్ యువసేన ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయమని పట్టణ ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు బ్రాహ్మండ్లపల్లి మురళీధర్ అన్నారు. గురువారం సుమన్ యువసేన జిల్లా అధ్యక్షుడు గుండా వెంకన్న సునీత ఆధ్వర్యంలో శంకర్ విలాస్ చౌరస్తాలో మజ్జిగను పంపిణీ చేసి మాట్లాడారు. గద పదేండ్లుగా వేసవిలో బాటసారుల దాహహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు గోపారపు రాజు, బొల్లం సురేశ్, గుడిపాటి రమేశ్, యాదా కిరణ్, బోనగిరి విజయ్‌కుమార్, పాలవరపు నరసింహారావు, దారం రమేశ్, శ్రీరంఘం కళ్యాణ్, కందిమల్ల రమేశ్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

త్రిపురారం, ఏప్రిల్ 11: మండల కేంద్రానికి చెందిన కొత్త వెంకటరామయ్య అనారోగ్యంతో గురువారం ఉదయం మృతిచెందారు. ఆయన అంత్యక్రియల కోసం మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు అనుముల శ్రీనివాస్ రెడ్డి రూ.10 వేల ఆయన కుటుంబసభ్యులకు అంద జేశారు. ఆయన వెంట జంగిలి శ్రీనివాస్ ఉన్నారు.

పరామర్శ

తిరుమలగిరి(సాగర్): మండలంలోని చింతపాలెం గ్రామానికి చెందిన యల్లమల్ల భిక్షమయ్య బుధవారం అనారోగ్యంతో మృతిచెందారు. ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి గురువారం భిక్షమయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించారు.

ఉప్పొంగిన భక్తి భావం

● ఘనంగా రంజాన్ వేడుకలు

సూర్యాపేట రూరల్, ఏప్రిల్ 11 : రంజాన్ పండుగ పవిత్రతకు, త్యాగానికి చిహ్నమని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో జనగామ రోడ్డులో గల ఈద్గాలో రంజాన్ వేడుకల్లో భాగంగా నిర్వహించిన ప్రార్థనలో ఆయన మాట్లాడారు. రంజాన్ పండుగలో భాగంగా ముస్లింలు నిర్వహించిన ప్రార్థనలో మాజీ ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిశోర్, జడ్పీటీసీ జీడి భిక్షం, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

బొడ్రాయిబజార్ : రంజాన్ వేడుకల్లో పాల్గొన్న టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి

అర్వపల్లి : అర్వపల్లి శివారులో ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

మేళ్లచెర్వు : రామాపురం గ్రామంలో ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

పాలకవీడు : యల్లాపురంలో రంజాన్ వేడుకలో పాల్గొన్న ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంపీపీ గోపాల్

నేరేడుచర్ల : నేరేడుచర్లలో మైనార్టీ సోదరులకు శుభాకాంక్షలు తెలుపుతున్న మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కొణతం చిన్న వెంకట్‌రెడ్డి

హుజూర్‌నగర్‌లో రంజాన్‌లో ప్రార్థనలు నిర్వహిస్తున్న ముస్లింలు

మునగాల : మజీద్ నందు నమాజ్ చేస్తున్న ముస్లింలు

చిలుకూరు : చిలుకూరులోని ఈద్గాలో ప్రార్థన చేస్తున్న ముస్లింలు

నాగారం : శాంతినగర్‌లో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

నూతనకల్ : ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

ఆత్మకూర్ ఎస్. : ఏనుబాముల ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి

మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని గురువారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో పూలే విగ్రహానికి, చిత్రపటాలకు వివిధ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే సేవలను కొనియాడారు. వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

- నమస్తే తెలంగాణ నెట్‌వర్క్

బొడ్రాయిబజార్ : పూలే విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, బీసీ సంక్షేమ సంఘం నాయకులు

కోదాడ రూరల్ : కోమరబండ జ్యోతిరావుపూలే గురుకుల పాఠశాలలో పూలే జయంతి వేడుకలు

చిలుకూరు : తాసీల్దార్ కార్యాలయంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేస్తున్న తాసీల్దార్, సిబ్బంది

తిరుమలగిరి : జ్యోతిబాపూలే చిత్ర పటానికి పూలమాలలు వేస్తున్న కందాల దామోదర్‌రెడ్డి

తుంగతుర్తి : మండల కేంద్రంలో పూలే విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

నాగారంలో యువజన సంఘం ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకల్లో పాల్గొన్న యువకులు

నూతనకల్ : జ్యోతిబా పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

అర్వపల్లి : తిమ్మాపురంలో పూలే విగ్రహానికి పూలమాలలు వేస్తున్న అంబేద్కర్ పూలే అధ్యయన వేదిక నాయకులు

నేరేడుచర్ల బీసీ గురుకుల పాఠశాలలో మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

దుర్గా మాతకు సారె

నకిరేకల్, ఏప్రిల్ 11 : పట్టణంలోని కనకదుర్గ ఆలయం సహస్ర దుర్గ అమ్మ మనసారె కార్యక్రమంలో భాగంగా గురువారం దుర్గా దేవికి 21 మంది మహిళలు 21 సారె పోసే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ గౌరవ సలహాదారులు బ్రహ్మదేవర పద్మ, గర్రె ఝాన్సీ, అధ్యక్షురాలు రావిరాల కవిత, కార్యదర్శి చల్లా రమాదేవి, మూడుదుండ్ల వెంకటలక్ష్మీ, చంద్రకళ, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు

'నేటి బీఆర్ఎస్ సమావేశాన్ని విజయవంతం చేయాలి'

మునగాల, ఏప్రిల్ 11 : బీఆర్ఎస్ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డికి మద్దతుగా కోదాడ పట్టణంలోని గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్ నందు శుక్రవారం నిర్వహిస్తున్న నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు తొగరు రమేశ్ గురువారం పిలుపునిచ్చారు. సమావేశం ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని తెలిపారు. సమావేశానికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కృష్ణారెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు

బడుగుల లింగయ్యయాదవ్, మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ హాజరు కానున్నట్లు తెలిపారు.

కేవీకేలో కొనసాగుతున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకుంటున్న థియో వాన్ డిసాండే

నెదర్లాండ్ డెవలప్‌మెంట్ కో ఆపరేషన్ మినిస్ట్రీ కేవీకే సందర్శన

గరిడేపల్లి, ఏప్రిల్ 11 : మండలంలోని గడ్డిపల్లి గ్రామంలో గల కృషి విజ్ఞాన కేంద్రంను గురువారం మాజీ సీనియర్ పాలసీ అడ్వైజర్, నెదర్లాండ్ డెవలప్‌మెంట్ కో ఆపరేషన్ మంత్రిత్వ శాఖ థియో వాస్ డిసాండే సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెదర్లాండ్ ప్రభుత్వ సహకారంతో అగ్రి బయోటెక్ ఫౌండేషన్ సహకారంతో అనేక పరిశోధనలు, విస్తరణ ప్రాజెక్టులను కేవీకే చేపట్టినట్లు తెలిపారు. నాటి మినిస్ట్రీ ఫర్ డెవలప్‌మెంట్ కో ఆపరేషన్‌లో ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్‌గా తాను ఆంధ్రప్రదేశ్, నెదర్లాండ్ బయోటెక్ ప్రోగ్రాంకు నిధులు సమకూర్చడంలో, ప్రాజెక్ట్ పర్యవేక్షణలో కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు. తదుపరి కేవీకేలో జరుగుతున్న శిక్షణ కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కేవీకే సెక్రటరీ డాక్టర్ ఎం.స్నేహలతా రెడ్డి, ఎస్ఏఐఆర్డీ డైరెక్టర్ ఘంటా అమరేందర్‌రెడ్డి, కేవీకే ఇన్‌చార్జి పీసీ నరేశ్ పాల్గొన్నారు.

వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేయాలి

● సీపీఐ నాయకులు

హుజూర్‌నగర్, ఏప్రిల్ 11 : వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేయాలని రైతు సంఘ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం అఖిల భారత కిసాన్ సభ 88వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పార్టీ సీనియర్ నాయకుడు మామిడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రైతులను ఇబ్బందులకు గురి చేసే నల్ల చట్టాలను రద్దు చేయకుండా కేంద్ర ప్రభుత్వం కాలయాపన చేస్తుందని మండిపడ్డారు. రానున్న ఎన్నికల్లో మోదీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రైతు సంఘ నాయకులు కంబాల శ్రీను, సూర్యనారాయణ,

పార్టీ నాయకులు ఎల్లావుల రాములు, మల్లీశ్వరి, గుండు వెంకటేశ్వర్లు, రమేశ్, నరసయ్య, సత్యనారాయణ, కృష్ణ, వెంకన్న పాల్గొన్నారు.